# 1

# నిత్యత్వం కొరకు పరీక్షించుట

## (యోబు 1-3)

యోబు గ్రంథం సెట్టింగ్ ఊజులో. పాలస్తీనా, అరేబియాల మధ్య సరిహద్దు ప్రాంతంలో ఊజు ఉన్నట్టు నమ్మబడుతుంది. యోబుకు పారంపర్యంగా కనుపరచిన స్థలము – హోరాను, అది గలిలయ సముద్రానికి తూర్పు ప్రాంతములోని సారవంతమైన ప్రదేశం.

నిజంగా యోబు గ్రంథం ఎవరు రాశారో మనకు తెలియదు, కాని ఈ పక్షంగా కొన్ని ప్రాచీన కథలు గుర్తింపతగినవైయున్నాయి. మోషే ఈ గ్రంథాన్ని రాశాడనే సిద్ధాంతాన్ని కొందరు సపోర్టు చేస్తారు. సెప్టూజంట్ ఫుట్‌నోట్ – పారంపర్యాన్ని కోట్ చేస్తూ, ఆదికాండం 36:33లోని రెండవ ఎదోము రాజైన యోవాబును యోబుగా గుర్తించింది. గ్రంథములో వర్ణింపబడిన సెట్టింగును, యివ్వబడిన పేర్లును – ఎదోమీయుల ఆరంభ కాలపు సెట్టింగుతో పొందిక కలిగియున్నాయి. ఇది నిజమైతే, ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఉన్న తొలి సంవత్సరాల కాలంలో యోబు ఉన్నట్టు తెలియబడుతుంది. ఐగుప్తులో కరువు ప్రారంభమైన కొద్ది కాలానికి యోసేపు కనానులో ఉన్న తన తండ్రిని, స్వజనమును ఐగుప్తులోనికి పిలిపించుకొన్న మీదట, ఐగుప్తులోనే ఇశ్రాయేలు గొప్ప జనముగా వృద్ధి పొందింది, ఎదోమీయులు కూడ పాలస్తీనాకు ఉత్తర దిశగాను, తూర్పు దిశగాను వృద్ధినొందుచున్న దేశంగా ఉండిపోయింది.

తాను మిద్యానులో ఉన్న దినాల్లో మోషే ఈ గ్రంథాన్ని రాసినట్టు యూదుల పారంపర్యం ఆరోపిస్తుంది. ఇది కూడ జరుగ సాధ్యపడే, పై పారంపర్యానికి విరోధము కానిదైయుంది. యోబు సంతతినుండి మోషే ఈ సంగతిని తెలిసికొనియుండవచ్చు. మిద్యాను ఎదోము సరిహద్దులో ఉంటుంది. ఆ రెండు ప్రాంతాలు ఒకదానితో నొకటి వర్తక సంబంధాలు కలిగియున్నాయి.

యోబు నిజమైన వ్యక్తిగా బైబిలులోని యితర లేఖకులు సయితం గుర్తించారు. నిజాన్ని వివరించడానికి పుట్టిన కాల్పనిక వ్యక్తి కాదు (యెహెజ్కేలు 14:14, 20; యాకోబు 5:11).

### యోబు మంచి జీవితం (1:1-5, 8)

బహు తక్కువమంది యోబులా దీవించబడ్డారు. అతని గొప్ప దీవెనలలో అనేకములు 1:1–5లో పేర్కొనబడ్డాయి:

> ఊజు దేశమందు యోబు అను ఒక మనుష్యుడుండెను. అతడు యథార్థ

> వర్తనుడును, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు. అతనికి ఏడుగురు కుమారులును ముగ్గురు కుమార్తెలును కలిగిరి. అతనికి ఏడువేల గొఱ్ఱెలును మూడువేల ఒంటెలును, అయిదువందల జతల యెడ్లును, అయిదు వందల ఆడుగాడిదలును కలిగి, బహుమంది పనివారును అతనికి ఆస్తిగా నుండెను – గనుక తూర్పు దిక్కు జనులందరిలో అతడే గొప్పవాడుగా ఉండెను. అతని కుమారులందరు వంతులచొప్పున అనుదినము ఒకరినొకరు తమ తమ యిండ్లలో విందుచేయనై కూడినప్పుడు తమ ముగ్గురు అక్కచెల్లెండ్రు తమతో కలిసి అన్నపానములు పుచ్చుకొనవలెనని వారిని పిలిపించుచు వచ్చిరి. వారి వారి విందు దినములు పూర్తికాగా యోబు, తన కుమారులు పాపముచేసి తమ హృదయములలో దేవుని దూషించిరేమో అని వారిని పిలువనంపించి వారిని పవిత్రపరచి, అరుణోదయమున లేచి వారిలో ఒక్కొక్కని నిమిత్తమై దహనబలి అర్పించుచు వచ్చెను. యోబు నిత్యము ఆలాగున చేయుచుండెను.

యోబు యథార్థవర్తనుడును న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడనడంలో, అతడు ఏ పాపమెరుగని నిర్దోషియని దాని అర్థం కాదు (1:1, 8) కాని దేవునికి నమ్మకమైనవాడని అర్థం. తన దేవుని ఆరాధించడంలోను, భక్తి కలిగియుండడంలోను అతడు సమర్పణకలవాడైయుండెను (1:5).

యోబు యొక్క దీవెనలలో మంచి కుంటుంబము ఒకటిగా ఉంది. అతనికి పదిమంది సంతానం, ఏడుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. వారు సన్నిహితమైన కుటుంబంగా ఉన్నారు. వారి వారి వంతుల చొప్పున కుమారులు విందు చేసికొంటూ ఉండేవారు – ఒకవేళ “అది వారి” జన్మదినమై యుండవచ్చు వారందరు కలిసి అందులో పాల్గొని ఆనందిస్తూ ఉండేవారు. కుటుంబాలు అలా కలిసికొనడంలో వారు ఆనందించేవారు. కుటుంబం యొక్క ప్రేమ, దాని సన్నిహితత్వం కంటె మించిన దీవెన తండ్రికి మరేదీ ఉండదు.

యోబుకు ఎంతో గొప్ప ఐశ్వర్యముంది. ఆ దినాల్లో, గొర్రెల, గొడ్ల మందలతో ఐశ్వర్యాన్ని తులతూచేవారు. అతనికి 7000 గొర్రెలు, 3000 ఒంటెలు, 500 జతల ఎడ్లు, 500 ఆడ గాడిదలు, చాలామంది పనివారు అతనికి ఆస్తిగానుండెను, గనుక తూర్పు దిక్కు జనులందరిలో అతడే గొప్పవాడుగానుండెను.

మంచి ఆరోగ్యం లేకుంటే, భౌతికమైన దీవెనలు ఎన్ని ఉన్నా అవి లేనట్టుగానే భావించాలి, కాని యోబు మంచి ఆరోగ్యముగలవాడై ఉండెను. మంచి ఆరోగ్యం లేకుంటే ఐశ్వర్యానికి విలువలేకపోయేదే. అనారోగ్యంగా ఉంటే ఆస్తి కరిగిపోవచ్చు లేదా దాన్ని అనుభవించడానికి వీలులేకుండ ఉండవచ్చు.

యోబు స్నేహితులు అతని గౌరవించారు. అది కూడ గొప్ప దీవెనయే, వాస్తవంగా, దేవుని అంగీకారం కంటె, తమ స్నేహితుల అంగీకారానికే కొందరు ఎక్కువ విలువ యిస్తూ ఉంటారు. తన స్నేహితుల అంగీకారం కంటెను, యోబు తన దేవుని అంగీకారాన్ని ఎక్కువగా కోరుకున్నవాడైనా, వారిచ్చే గౌరవాన్ని అతడు అభినందించేవాడుగా ఉన్నాడు. మన స్నేహితుల అంగీకారాన్ని మనమందరం కోరుకుంటాం, అందులో ఆనందిస్తాం.

అన్ని ఆశీర్వాదములకు మించి, యోబు దేవుని అంగీకారమందు ఆనందించాడు:

"... అతడు యథార్థవర్తనుడును న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు, భూమిమీద అతనివంటివాడెవడును లేడు" (1:8). దేవుని చేత అంగీకరింపబడ్డామని ఎరుగుటకంటె మించినది ఏదీలేదు. ఏ మానవునికి ఎన్నడూ యివ్వనంత ప్రశంసను దేవుడు యోబునకిచ్చాడు. దేవుడు మన గురించి అలా మంచిని చెప్పడం కంటె జీవితంలో మనం సాధించాలనుకున్నది వేరే ఏముంటుంది?

## యోబుకు పరీక్ష (1:6-2:10)

అపవాది నాడు నేడు కూడ భూమిమీద ఉన్నాడు. దేవదూతలు ఆయన సముఖమునకు కూడివచ్చిన దినమొకటి తటస్థించింది. దేవుని కుమారులని యిక్కడ వాడబడిన పదం దేవదూతలుగా భావించబడుతుంది. ఏదియెలాగున్నా, అపవాది యొక్క శక్తిని గూర్చిన ఒక గొప్ప పాఠం యిక్కడ చెప్పబడింది. పరలోకమందు దేవుడు తన దూతలతో కూడిన సభలోనికే సాతాను ప్రవేశింపగలవాడైనట్టయితే, ఇక్కడ భూమిమీదనున్న స్థానిక సంఘాలలోనికి ప్రవేశించి తన కార్యాన్ని చేయగలడనడానికి ఆశ్చర్యపడనవసరం లేదు. వాడు "భూమి మీద ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచు"న్నట్టు చెప్పబడింది, గమనించు (1:7).

దేవుడు, సాతాను పరలోకపు మీటింగును గురించి మాట్లాడుకోలేదు, కాని భూమిమీదనున్న ఒకని గూర్చియే మాట్లాడుకున్నారు. ఆదాము, హవ్వలతో ఆరంభించి (ఆది. 3); దేవుని సృష్టిని ఆయననుండి దూరం చేయడానికి అపవాది తాను చేయగలి గినదంతా చేస్తూనే ఉన్నాడు, అయితే వాడు యోబును దేవునినుండి దూరం చేయలేక పోయాడు.

"– నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా?" (1:8) అని దేవుడు అపవాదిని ప్రశ్నించాడు. సాతాను యోబును గూర్చి ఆలోచించాడు. తరువాత యోబు స్నేహితులు అన్నట్టు, అపవాది యోబు మంచితనాన్ని ప్రశ్నించలేదు. సాతాను నేరుగా అసలు విషయానికి వచ్చాడు. వాడు యోబు ఉద్దేశాన్నే ప్రశ్నించాడు. యోబు దీవింప బడినట్టు దీవించబడినట్టయితే, ఎవడైనా నమ్మకంగానే ఉంటాడనేది వాని నమ్మకం. దేవుని సేవించడంలో యోబుకు స్వార్థపరమైన ఉద్దేశం ఉన్నట్టు వాడు యోబుపై నిందవేశాడు:

> యోబు ఊరకయే దేవునియందు భయభక్తులు కలవాడాయెనా? నీవు అతనికిని అతని యింటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివి గదా? నీవు అతని చేతిపనిని దీవించుటచేత అతని ఆస్తి దేశములో బహుగా విస్తరించియున్నది. అయినను నీవు ఇప్పుడు నీ చేయి చాపి అతనికి కలిగిన సమస్తమును మొత్తిన యెడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించి నిన్ను విడిచి పోవును అని యెహోవాతో అనగా ... (1:9–11).

దేవుడు తనకు ప్రసాదించినవాటి మీదనే గాని, దేనివిషయంలోను యోబు దేవుని గూర్చి పట్టించుకున్నవాడు కాడని సాతాను ఉద్దేశించాడు. దేవుడు యోబును దీవించడం మానివేస్తే యోబు దేవుని ప్రేమించడం మానుకుంటాడని అపవాది అంటున్నాడు.

వాని మాటలను పరీక్షించడానికి దేవుడు అపవాదికి అనుమతినిచ్చాడు. "తనకున్న దానినంతటిని తీసివేసి, అతడింకా నన్ను ప్రేమిస్తాడో లేదో చూడు–అయితే అతనిమీద మాత్రం నీ చేయి వేయవద్దు."

సాతాను శోధనల విషయంలో కొన్ని గొప్ప పాఠాలను మనం యిక్కడ నేర్చుకోవచ్చు. మొదటిది, యోబువంటి ఉత్తముడైన మనుష్యుడు కూడ అపవాది బారినుండి తప్పించుకోలేడు, మనం కూడ తప్పించుకోలేం. రెండవది, అపవాది శక్తివలన యోబు పరీక్షింపబడడానికి (కొంతవరకు) దేవుడే అనుమతి నిచ్చినట్టయితే – సాతాను శోధనగుండా పేతురు నడవాలని కోరుకొనియున్నట్టయితే (లూకా 22:31, 32), మనం కూడ శోధింపబడడానికి అతీతమైనవారమేమి కాము. మూడవది, దేవుడు సాతాను శోధనకు కొంత హద్దును నియమించాడు. యోబు భౌతిక దీవెనలను తొలిగించు నంతమట్టుకే ఆయన అపవాదికి అనుమతి యిచ్చాడు గాని (ఈ సందర్భంలో) అతని శరీరానికి ఏ హాని చేయనియ్యలేదు. తాను సహించగలదానికంటె ఎక్కువగా యోబును శోధించడానికి సాతానుకు అనుమతి నియ్యలేదు. మనమందరము శోధింపబడతాము "దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతే కాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగజేయును" (1 కొరింథీ. 10:13).

సాతానుకు దైవికమైన అనుమతి లభించినా, దైవికమైన హద్దులోనే ఉంచబడ్డాడు. సాతానును అదుపులో ఉంచగల శక్తి దేవునికి మాత్రమే ఉంది. "ఎందుకు? అంత తీవ్రంగా యోబును పరీక్షించేలా సాతానుకు అనుమతి నివ్వడంలో ఏ మేలు కలుగుతుంది?" అని మనం అడుగవచ్చు. ఆ గ్రంథంలోని ఉద్దేశమంతా ఈ ప్రశ్నకు జవాబు యివ్వడమే. మనం ముందుకు సాగేకొలది జవాబు బయలుపడుతుంది. సమస్తం దేవుని అదుపులో ఉంది. ఆయన ఏమి చేస్తున్నారో ఆయన ఎరుగు. ఆయన కార్యము న్యాయమే, ఎందుకంటె యోబును అతనికి కలిగిన సమస్తమును దేవునివే (కీర్తన. 24:1; 50:10–12; నిర్గమ. 19:5; హగ్గయి 2:8; యెహెజ్కేలు 18:4). యోబు దీన్ని గ్రహించాడు. "–నేను నా తల్లి గర్భములో నుండి దిగంబరినై వచ్చితిని, దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్లెదను; యెహోవా యిచ్చెను యెహోవా తీసికొనిపోయెను, యెహోవా నామమునకు స్తుతి కలుగును గాక" అని అతడన్నాడు (యోబు 1:21).

యోబు వద్దనుండి అపవాది తొలిగించిన దీవెనలను గమనించు: అతని ఎడ్లు, గాడిదలు, గొర్రెలు, ఒంటెలు, అతని సేవకులలో ఎక్కువమంది, మరియు అతని పిల్లలు (1:13–22). ఒకటవ అధ్యాయంలో పేర్కొనబడిన దీవెనలలో రెండు మాత్రం అతనినుండి దూరం చేయబడలేదు. యోబు నీతినిగాని, దేవుని అంగీకారాన్ని గాని అతని వద్దనుండి సాతాను దూరం చేయలేకపోయాడు. యోబు వద్దనుండి సాతాను తొలిగించగోరిన ప్రధానమైన దీవెనలు అవే. మన కుటుంబాలు ఎంత యోగ్యంగా ఉన్నాయో, భౌతిక ఐశ్వర్యం ఎంత గొప్పదో, లేక మనకు ఎందరు సేవకులున్నారో అపవాదికి లక్ష్యంలేదు. వాడు ద్వేషించేదంతా, మనం దేవుని ప్రేమించడం, దేవుడు మనలను ప్రేమించడమే.

అతని భౌతికమైన ఐశ్వర్యాన్ని తొలిగించడంవలన దేవుని పట్ల యోబుకున్న ప్రేమ

సన్నగిలిపోతుందని అపవాది తలంచాడు. తనకు ఆ సందేశాన్ని యిచ్చేలా మిగిలి ఉన్న ఒక్కొక్క వ్యక్తిని గాక, అపవాది యోబుయొక్క ఎడ్లను, గాడిదలను, గొర్రెలను, ఒంటెలను అతని సేవకులను, పిల్లలను సహా లయపరచాడు అటు పిమ్మట సాతాను యోబు కుంటుంబాన్ని మొత్తాడు.

మొదటి పరీక్ష అనంతరం రెండవ పెద్ద పరీక్ష వచ్చింది (2:1-10). దేవుడు, సాతాను మరల మాట్లాడుకున్నారు, నమ్మకమైన తన సేవకుడగు యోబును గూర్చి ఆయన సాతానుకు గుర్తుచేశాడు. జరిగినదానంతటిలో, యోబు పాపం చేసినవాడు గాని, దేవుడు అన్యాయం చేసెనని చెప్పినవాడుగాని కాదు. యోబు మొదటి పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. రెండవ పరీక్షలో అతడు పాస్ కాగలడా?

తరువాత అపవాది యోబు మంచి ఆరోగ్యం మీద గురిపెట్టాడు. యోబు దినాల్లో మంచి ఆరోగ్యం దేవుని అనుగ్రహానికి సూచనగా ఉండేది. అతడు దేవునిచే అంగీకరింపబడినట్టు నమ్మకుంటే, ఒక మంచి మనిషి సహా ఆరోగ్యాన్ని అనుభవించడం కష్టమైయుంటుంది.

సాతాను అంత తేలికగా వదలిపెట్టేవాడు కాదు. "ఇంకొక సారి నీవు నీ చేయి చాపి అతని యెముకను అతని దేహమును మొత్తినయెడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించి నిన్ను విడిచి పోవు"నని సాతాను దేవునితో అన్నాడు (2:5). అపవాది తన పరిధులను విశాలపరచుకొన గోరుతున్నాడు. అందుకు దేవుడు "అతడు నీ వశమున నున్నాడు; అతని ప్రాణము మాత్రము నీవు ముట్టవద్దని సెలవిచ్చెను."

యోబు శ్రమ హెచ్చింది. అరికాలు మొదలుకొని నడినెత్తివరకు బాధగల కురుపులతో సాతాను యోబును మొత్తాడు. "అతడు ఒళ్లు గోకుకొనుటకై చిల్ల పెంకు తీసికొని బూడిదెలో కూర్చుండెను." అతని భార్య అతనికి వ్యతిరేకంగా తిరిగింది. ఆ స్థితిలో జీవించేదానికంటె, దేవుని దూషించి మరణించుట మేలని ఆమె అతని ఒప్పించడానికి ప్రయత్నించింది. దేవునినుండి కేవలం మేలే కావాలని కోరుకొనడం స్వార్థమని, కీడును సహా అనుభవించ తగుతుందని యోబు తన భార్యను మందలించాడు. తీపితో చేదు కూడ వస్తుందని యోబుకు తెలుసు. అతడు దాన్ని కోరుకోలేదు, గాని దాన్ని అతడు అంగీకరించాడు.

## యోబు ప్రశ్న (2:11-3:26)

తన్ను ఆదరించడానికి ముగ్గురు స్నేహితులు యోబును దర్శించారు (2:11-13). ఎలీఫజు, బిల్దదు, జోఫరు అనువారు దూరంనుండి యోబును చూసి గుర్తుపట్టలేక పోయారు. ఒక్క మాట కూడ పలుకకుండ వారు అతనితో పాటు ఏడు దినాలు దుఃఖించారు. ఎందుకంటె యోబు యొక్క దుఃఖము బహు ఘోరమైనదిగా ఉంది.

తాను జన్మించిన దినాన్ని యోబు శపించాడు (3:1-10). సజీవంగా ఉన్నందుకు కూడ ఆనందించలేనంత దుఃఖ సాగరంలో అతడు మునిగియున్నాడు. అంతటి విషాదకరమైన స్థితిలో ఉండడానికి తగిన కారణం లేకపోయింది. జన్మించినప్పుడే తాను ఎందుకు మరణించలేదో అని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు (3:11-19). జీవించి ఆ దుఃఖం అనుభవించేదానికంటె, జన్మించినప్పుడే చనిపోయి ఉంటే బాగుండేదని అతడు

తలచాడు. మరణంలో కనీసం తానైనా నెమ్మదిననుభవించేవాడే. మరణమందు "దుర్మార్గులు ఇక శ్రమపరచరు, బలహీనులై అలసినవారు విశ్రాంతి నొందుదురు. బంధింప బడినవారు కార్యనియామకుల శబ్దము వినక యేకముగా కూడి విశ్రమించుదురు" అని అతని నమ్మకం (3:17, 18). ఆ వేదన అనుభవించేదానికంటె, ఆ సమయములో మరణించి విశ్రమించడం యోబుకు కోరదగినదైయుంది. ఒంటరితనము, దుఃఖము కంటె మరణమే మేలని అతనికి తోచింది. దాచబడిన ధనము కొరకు త్రవ్వకాలు చేసేవారివలె అతడు మరణంకొరకు వెదకాడు.

ఈలాటి దుఃఖకరమైన అవస్థను ఎదుర్కొనేలా దేవుడు నరునికి జన్మనెందుకిస్తాడోనని అతడు ఆశ్చర్యపోయాడు. ఈ నాటకంలో ప్రవేశించినకొద్దీ మన ప్రశ్నలను చేర్చుతూ ఉంటాం. అతని పిల్లలు ఎందుకు చావవలసివచ్చింది? సేవకులు ఎందుకు చావవలసి వచ్చింది?

తన యింటివారికి ఆపద ఎప్పుడైన రావచ్చునని యోబు ఎల్లవేళలా అనుకుంటున్నా, ఈ సంఘటనలు సంభవించేలా దేవుడు ఎందుకు అనుమతించాడో అతనికి అర్థం కాలేదు. "ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది. నాకు నెమ్మది లేదు సుఖము లేదు విశ్రాంతి లేదు శ్రమయే సంభవించుచున్నది" (3:25, 26). అతని కాపుదలను ఎన్నడును కించపరచలేదు, దేవుని ఆరాధించడం అతడు ఎన్నడూ మానలేదు, దేవునికి భక్తిని కనుపరచుటలో ఎన్నడును వెనుకంజవేయలేదు. అలాటివి చేసి ఉంటే - యిట్టి విపత్తు సంభవిస్తుందేమోనని అతడు భయపడ్డాడు. అయినా అది జరిగింది, ఎందుకు?

ఆలాటి పరిస్థితులు మనలను కూడ ఎదుర్కొంటాయి. "ఎందుకు" జరిగాయోనన్న ప్రశ్న మనలో కూడ రేగుతుంది. దేవుని దృష్టిలోనుండి మనం జీవితాన్ని సహజంగా చూడము. ఆయన మార్గములు మన మార్గముల వంటివి కావు. భిన్న వెలుగులోనుండి తగిన కాలంలోనే యోబు దేవుని చూడ వచ్చాడు. అతడు తన బాధలకు సంసిద్ధుడయ్యే ఉన్నాడు.

## ముగింపు

దేవుడు మనలను నిరంతరం భూమిపై జీవించునట్లుగా సృష్టించలేదు. పరలోకమందు మనకు శ్రేష్ఠమైన స్థలాన్నే సంకల్పించాడు. అక్కడ జీవితానికి సిద్ధపడేలా ఈ లోకము పరీక్షంచు స్థానమైయుంది.

> నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానావిధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి (యాకోబు 1:2-4).